నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం జూలై 29, 2024 www.navatelangana.com

రాఘవపూర్‌లో బోనాల పండుగ

నవతెలంగాణ- రాజాపూర్



మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచా యతీలో ఆదివారం కోట మైసమ్మ తల్లి వారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.డప్పుల సప్పులతో నృత్యాలు చేస్తూ బోనం ఎత్తుకొని కోట మైసమ్మ గుడికి దగ్గరికి బయలుదేరి దీపా దుపా నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ ప్రియాంక చిరం జీవి, మాజీ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ యువ నాయకులు మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్దన్ గౌడ్, కృష్ణ, కేశవులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి :ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. 75వ వనమహోత్సం సందర్భంగా ఆయన ఆది వారం మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని స్టేట్ హోంలో మొక్కలు నాటారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75 వ వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మన జిల్లాకు 55 లక్షల మొక్కలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఇప్పటివరకు 35 లక్షల మొక్కలను నాటమన్నారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలు అందిస్తున్నామని, వారు వాటిని విధిగా పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, డిఎఫ్ఓ సత్యనారాయణ, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, వార్డు ఆఫీసర్ టి.సంధ్య,మున్సిపల్ సిబ్బంది,స్టేట్ హెూంసిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

- కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు ,కురుమయ్య



నవతెలంగాణ- హన్వాడ

సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, కురుమయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంక్షేమ హాస్టల్ యాత్ర నిర్వహించారు.హన్వాడ హాస్టల్ లో సర్వే చేయగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు గదులు లేవు మరుగుదొడ్లు లేవు బయటకు పోవాల్సి వస్తుందని భయంతో విద్యార్థులు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. 2వేల మంది విద్యార్థులుంటే ఉండడానికి స్థలం లేదన్నారు. వర్షం వస్తే పిల్లలు వానలో తడవలసిందన్నారు. అధికారులు హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు వంటగదిలేక మెట్ల కిందనే వంట చేస్తున్నారని ఇంత దుర్భరమైన పరిస్థితి ఎక్కడ లేదని అన్నారు.విద్యార్థులకు పెర్మనెంట్ బిల్డింగు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆది విష్ణు ,నాయకులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : సాంఘిక సమక్షమ హాస్టల్లో చదివే పేద విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కేవీపీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లెల మాణిక్యం రాజు,కార్యదర్శి ఎం కురుమయ్య లు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంక్షేమ హాస్టల్ యాత్రలో భాగంగా ఆదివారం మహమ్మదాబాద్ బాయ్స్,గర్ల్స్ హాస్టలు,నంచర్ల బాయ్స్ హాస్టలను పరిశీలించారు. హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్స్ ప్రారంభమై ఇప్పటికీ మాకు దుప్పట్లు, నోట్ బుక్స్, బ్యాగులు మాకు పూర్తిస్థాయిలో మెటీరియల్ రాలేదు,మెనూ ప్రకారం భోజనం పెట్టట్లేదు, హాస్టల్లో దోమల బెడద ఎక్కువయింది. స్వచ్ఛమైన తాగునీరు అందించట్లేదని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలోకేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

ఉమ్మడి రాష్ట్రానికి మాజీ కేంద్ర మంత్రులు జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కేంద్రమంత్రిగా దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, జిల్లా ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు అవెజ్ అహ్మద్, నాయకులు జె.చంద్రశేఖర్, ఫహీం అంజద్, గులాం జహీర్, మూసా చావుష్, అఫ్సర్ అలీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : ఉమ్మడి రాష్ట్రానికి మాజీ కేంద్ర మంత్రులు జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయిలు, మల్లి కార్జునరెడ్డి , బాల్ రెడ్డి, మహమ్మద్ గౌస్, నరసింహ, ,వెంకటేష్ గౌడ్, లక్ష్మారెడ్డి జహీర్, జాంగిరు, రాములు, బాలయ్య, రమేష్, బుచ్చిరెడ్డి, ఉస్మాన్, కృష్ణ యాదవ్, బంగారు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంలోనే కాదు...
దైవచింతనలోనూ ముందంజ

- ఆలయానికి తబ్లాలు, హార్మోణియం అందజేత..
- మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు
- మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి

నవతెలంగాణ- బాలానగర్

రాజకీయంలోనే కాదు.... దైవచింతనలోనూ ముందువరుసలో ఉంటారు మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి.,రాజకీయపరంగా ఎంత బిజీగా ఉన్నా... దైవభక్తికి సమయాన్ని కేటాయిస్తూ.. ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. వారిరువురు.ఒకరు మాజీ ఎంపీపీగా.. మరొకరు మాజీ సర్పంచ్ గా కొనసాగి వారికి తోచిన సహాయ సహకారాలు అందిస్తూ... దైవ భక్తిలోనూ రాణిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పవచ్చు. శ్రీ శివ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణంలోను గ్రామపెద్దలు.. యువకుల సమన్వయంతో వారు ముఖ్యపాత్ర పోషించారు.శనివారం రాత్రి రాజాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి మాజీ ఎంపీపీ నర్సింలు తబ్లాలు అందజేయగా... మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి హార్మోనియం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక భావనను కూడా పెంపొం దించుకోవాలన్నారు.ఎవరు చేసే వృత్తిలో వారు బిజీగా ఉన్నా దైవ భక్తి కోసం కొంత సమయాన్ని కేటాయిస్తే ప్రజల్లో భక్తి భావం పెంపొందిం చడంతో పాటు... ముక్తి లభిస్తుందని అన్నారు. అనంతరం భజన బృందం సభ్యులు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి రాజకీయంగా రాణిస్తూ... దైవ చింతనలోనూ తమ భక్తిని చాటుతున్నారని..భజన బృందం సభ్యులు కోరిన తడువే ఒకరు తబలాలు అందజేయగా మరొకరు హార్మోణియం అందించారు. భజన కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు.అనంతరం ఆలయ ఆవరణలో మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డిని భజన బృందం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వనపర్తి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి అచ్చయ్య భజన బృందం సభ్యులు కటిక శ్రీనివాసులు, గొల్లపల్లి పెంటయ్య, కుమ్మరి కృష్ణయ్య, వాస జగతయ్య, కప్పెరి సత్యనారాయణ రెడ్డి, వనపర్తి సత్తయ్య, నారాయణరెడ్డి, కుమ్మరి మల్లయ్య, సున్నపు నర్సింలు తదితరులు ఉన్నారు.



జిల్లాకు వరాల జల్లు

- ఆగస్టు ఒకటో తేదీన వంద కోట్లతో యాభై ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం
- రాజకీయంగా ఎంత ఎదిగినా మీ సొంత బిడ్డను...: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- జైపాల్‌రెడ్డి అందరికీ ఆదర్శం
- జైపాల్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ
- వరాల జల్లులు కురిపించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి







నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో తీర్చదిద్ది దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పని చేస్తానని ఈ విషయంలో రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగినా మీ సొంత బిడ్డను... మీ అవసరాలు అన్నీ తెలిసిన వ్యక్తి.వాటిని తీర్చే బాధ్యత నాపై ఎంతో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలోని కొత్త జంక్షన్‌లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి ఐదో వర్ధంతిని నిర్వహించి ఆయన కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్, రాజనర్సింహ, ఎంపీలు మల్లు రవి, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు.అంతకు ముందు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఢిల్లీకి రాజునైనా తల్లికి కొడుకునేనని పుట్టిన గడ్డను మరిచిపోనన్నారు.ప్రస్తుతం తాను ముఖ్యమంత్రి అయిన ప్పటికీ అప్పట్లో జడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎంపీ స్థాయి నుంచి వచ్చానని ఈవిషయంలో ప్రజలు తనపై నమ్మకంతో గెలిపించడం ఇప్పటికీ మరిచిపోలేనని తెలిపారు.తాను ఎంత ఎత్తుకు ఎదిగినా నేను నల్లమల బిడ్డను... మీ సోదరుడినని... ఎప్పటికీ మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటానని సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి అంటే ఒక సిద్ధాంతకర్త అని... ఆయన గురించి ఎంతో ఆలోచించి మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. జైపాల్‌రెడ్డి తాను నమ్మిన సిద్ధాంతం ప్రకారం రాజకీ యాల్లోనూ, వ్యక్తిగతంగానూ నడుచుకొని ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. దేశ రాజకీ యాలను ఒక సిద్ధాంతం ప్రకారం నడిపించారని రాష్ట్ర కొనియాడారు.ఐదుమార్లుఎంపీగా,రెండుమార్లు ఎమ్మెల్సీ గా ఉన్నప్పటికీ తాను ఎలాంటి పదవిలో లేనప్పటికీ నమ్మిన సిద్ధాంతాన్ని మరిచిపోలేదన్నారు. పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని ఆయన నేర్పిన విలువలను ప్రతి ఒక్కరూ ఇప్పటికీ పాటిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడంలో సైతం జైపాల్‌రెడ్డి ఎన్నో సూచనలు చేశారని... ఆయన సూచనలతోనే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని ఆయన చెప్పిన విధంగా చేయడంతోనే క్యాబినేట్‌లో ప్రత్యేక రాష్ట్రం ఆమోదం లభించిందిందని సీఎం వివరించారు.

జిల్లాకు వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ముఖ్యమంత్రి సమావేశంలో జిల్లాకు వరాల జల్లు కురిపించారు. ఆయన అప్పట్లో ప్రాతినిథ్యం వహించిన తన సొంత జిల్లా మిడ్జిల్‌కు ఎంత చేసినా తక్కువేనని అన్నారు. ఈ మేరకు కల్వకుర్తిలో వంద పడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నట్లు సభాముఖంగా తెలిపారు. దీంతో పాటు ఆర్ అండ్అండ్‌బీ రోడ్లకు రూ.180 కోట్లు, యువతలో మరింత చైతన్యంతీసుకువచ్చేందుకు ఆమనగల్లుకు స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.10 కోట్లు, డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీలను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే హైలెవల్ బ్రిడ్జిలు ఐదు అవసరం ఉన్నాయని అందుకు రూ.15 కోట్లు మంజూరు చేశారు. మాడ్గుల మండలానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎడ్యుకేషన్ ఇన్సిట్యూట్, పేద పిల్లల చదువులకు రూ.10 కోట్లు మంజూరు చేశారు.అలాగే పంచాయతీరాజ్ రోడ్లకు మండల కేంద్రాలు, తండాలు, గ్రామపంచాయతీలకు బ్లాక్ ట్యాపింగ్ (బీటీ) రోడ్లు త్వరలోనే వేయిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రంకు రెండు లైన్ల రోడ్లను... హైదరాబాద్‌కు నాలుగు లైన్ల రహదారిని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు హైదరాబాద్ శ్రీశైలంకు వెళ్ళే భక్తుల సంఖ్య ఎంతో పెరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి మీదుగా నాలుగు లైన్ల రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఇప్పటికే కేంద్ర మంత్రిని కలిసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తండా హైస్కూల్ అభివృద్ధికి రూ.5 కోట్లు, వెల్దండ మండల కేంద్రంలోని పాఠశాలకు అదనంగా రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జైపాల్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణరావు, జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ మల్లురవి,సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, రాజేష్, శ్రీనివాస్, అనిరుధ్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి, నాయకులు వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ సైనికులకు సంపూర్ణ సహకారం అందిస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహబూబ్ నగర్



మాజీ సైనిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం ఉంటుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పసుల కిష్టారెడ్డి ఫంక్షన్ హాల్ లో మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ కార్గిల్ దివాస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్గిల్ యుద్ధ సమయంలో మరియు వివిధ సందర్భాలలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరమాతలకు వీరవనితలకు ఆయన ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం వారు చేసిన సేవలు చాలా అమోఘం అని ఎందరో వీరులు ప్రాణాలను సైతం లెక్కచేయక దేశం కోసం ప్రాణాలు అర్పించారని అలాంటి వీరులను కన్నతల్లి తండ్రుల కు ఈ దేశం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధం మన కళ్ళ ముందు జరిగిందన్నారు. ఎంతో క్లిష్టమైన పరిస్థితుల్లో, మన జవాన్ లు దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయక ఎందరో వీరులు ప్రాణాలను కోల్పోయారని, వేల సంఖ్యలో జవాన్లు క్షతగాత్రు లుగా మారిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సైన్యం లో పనిచేసిన మీరన్నా, మీ కుటుం బ సభ్యులు అన్న కూడా సమాజం లో ప్రత్యేక అభి మానం ఉంటుందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో పదవీ విరమణ పొందిన ఆర్మీ ఉద్యోగుల కోసం వారి కుటుంబ సభ్యులకు కోసం ప్రభుత్వం తరపున మీ న్యాయమైన సమస్యలకు పరిష్కారం చేయిస్తానని గత ఎన్నికల సందర్భంగా మీ సమస్యలు కొన్ని నా దృష్టికి వచ్చాయని వాటిని అమలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా మీకు అండగా ఉంటూ మీకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, వేణుగోపాల్ రెడ్డి, ఎంఆర్ కె రెడ్డి,రాములు , గోపాల్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, మల్లు నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమరవీరుల కుటుంబాల సభ్యులు, ఉమ్మడి జిల్లా మాజీ సైనిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలి'

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు కార్మిక ఉద్యమ చరిత్ర అనే అంశం పైన బోధిస్తూ స్వాతంత్రానికి పూర్వమే కార్మిక వర్గం సంఘం ఏర్పాటు చేసుకొని. అనేక హక్కులు, రాయితీలు బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించిందని, సమ్మె హక్కు ,పోరాడే హక్కును బ్రిటిష్ ప్రభుత్వమే గుర్తించిందని, నేటి ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తూ కనీస వేతనాలు అమలు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. మోడీ బీజేపీ ప్రభుత్వం మూడో సారి అధికారులకు వచ్చిన తర్వాత కార్మిక హక్కులను తీవ్రంగా అణిచివేయాలని చూస్తుందని, మరోవైపున స్కీములన్నిటిని రద్దు చేయాలని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని ప్రయత్నం చేస్తుం దన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి సంఘం నిర్మాణం సిఐటియు విశిష్టత అంశాన్ని బోధిస్తూ ఆశా కార్మికులు గత 20 ఏళ్లుగా అనేక పోరాటాలు చేసి కొన్ని హక్కులు ప్రభుత్వం నుంచి రాబట్టారని, నేటి ప్రభుత్వాలు బీజేపీ కేంద్ర ప్రభుత్వం సంఘాలే ఉండరాదని. సమ్మెలు చేయ రాదని పోరాటాలు ఉండరాదని ఆంక్షలు విధిస్తున్నారని, లేబర్ కోడ్లు తెచ్చి సమ్మె హక్కు, పోరాడే వారిపైన రాజద్రోహ (దేశద్రోహ) కేసులు బనాయించడం కార్మికుల పోరాటాలను అణిచివేయాలని. కేంద్ర బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో కార్మిక చట్టాలను నిర్వీర్యపరు స్తున్నారని ఆయన ధ్వజమెత్తారు .ఈనెల 30వ తేదీన చలో హైదరాబాద్ కు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ శిక్షణ తరగతులలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ మాట్లా డుతూ ఆశలు ఐక్యంగా పోరాడాలని జీతాల పెంపు కోసం పర్మినెంట్ కోసం ఉధృత పోరాటాలు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు. ఇందులో ఆశా యూని యన్ జిల్లా కార్యదర్శి సాధన, భాగ్య ,మహా లక్ష్మి, సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, సిఐటియు పట్టణ నాయకులు రాజ్ కుమార్, పవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో వైద్య సేవలు అందించాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ఆదివారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి మౌలిక వసతుల గురించి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పేరుకే సేవలు కాని స్పెషాలిటీ సంబంధించిన సేవలు అందడం లేదని. కార్డియాలజిస్టు, న్యూరాలజిస్టు, యూరా లజిస్ట్, రే డియాలజిస్టు, అప్తమాలజిస్టు, జనరల్ ఫిజీషియన్, నేఫ్రాలజిస్టు, గ్యాస్ట్రోఎంటరాలజిస్టు ,పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయని ఎమ్మారై స్కానింగ్ ,టు డికో, ఫోర్డికో తదితర పరీక్షలు కూడా బైటికి పంపుతున్నారని.హాస్పిటల్లో బాత్రూంలకి మరుగు దొడ్లకు తలుపులు కూడా లేవని, కిటికీలన్ని పగిలిపోయి రోగులకు వాన గాలి ఈగలు దోమలు విపరీతంగా వార్డులలోకి ప్రవేశిస్తున్నాయని. పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ పాత బిల్డింగ్ అంతా కురుస్తుందన్నారు. పగుళ్లు వచ్చాయని రోగులను ఇతర వార్డులోకి మార్చార ని వెంటనే బిల్డింగు కు రిపేర్లు చేపట్టాలన్నారు. నల్లాలకు క్యాపు లేక వాటర్ వృధాగా పోతున్నాయని. రోగులకు అందించే ఆహారం కూడా నాణ్యతగా లేదని రోగులు తెలిపారు అన్నారు. శానిటేషన్ కూడా అధ్వానంగా మారిందని. రోజుకు1000 నుండి రెండువేల మంది ఓపికి వస్తున్నారని. 500 నుంచి 1000 వరకు ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని. సీజనల్ వ్యాధుల వల్ల విపరీతంగా రోగుల బారిన పడుతున్నారని మలేరియా,డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్స్ తో వందలాదిమంది హాస్పిటల్ కు వస్తున్నారని సర్వేలో తెలిసింది. తక్షణమే జనరల్ హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని .ఖాళీ డాక్టర్ పోస్టు అన్ని భర్తీ చేయాలని, హాస్పిటల్లో మౌలిక వసతులు కల్పించాలని, రోగులకు అన్ని రకాల పరీక్షలు ,మందులు హాస్పిటల్ ద్వారానే అందిం చాలని. రోగులను హైదరాబాదుకు రెఫర్ చేయక ుండా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు జిల్లా జనరల్ హాస్పిటల్ లోనే అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి టౌన్ కార్యదర్శి బి చంద్రకాంత్, టౌన్ నాయకులు రాజ్ కుమార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

30న చలో ఇందిరాపార్క్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పెన్షనర్స్ ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 30వ తేదీన ఇందిరాపార్క్ దగ్గర మౌన దీక్ష చేపడుతున్నట్లు ఆల్ పెన్షనర్స్ జెఏసీ నాయకులు వెంకటేశ్వర్లు ,రామ దాసు, కిష్టయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ వివిధ శాఖల్లో పనిచేసి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ అందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ మౌన దీక్ష నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్వీయ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని జీకే మాస్టర్ షోటో కాన్ కరాటే దూ ఇండియా ఫౌండర్ చీఫ్ జి.కృష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రం అప్పన్నపల్లి కమ్యూనిటీ హాల్ లో జీకే షోటోకాన్ పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ మాస్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జి.కృష్ణయ్య మాట్లా డుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దేహదారుఢ్యంతోపాటు మానసి కంగా ఎదగవచ్చన్నారు.గత కొన్నేళ్ల నుంచి తమ షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. కరాటే మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో 8 మందికి ఎల్లో బెల్ట్ లు, 8 మందికి బ్లూ బెల్ట్ లు, ఏడుగురికి మెరూన్, ఆరుగురికి బ్రౌన్, ఇద్దరికీ ఆరెంజ్ బెల్టులు సాధించగా, డబుల్ ప్రమోషన్‌లోకవినయ,సహస్ర, ప్రకాష్, తేజస్విని, ఆధ్య బెల్టులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ నవీన్ కుమార్, హైదరాబాద్ కు చెందిన ఇన్ స్ట్రక్టర్ తిరుమలేష్ ,బ్లాక్ బెల్ట్ విద్యార్థులు నిశాంత్,అక్షర,నందిని,సాయివర్షిని,అభినవ్, ఎస్.నందిని పాల్గొన్నారు.

ప్రజా పాటలకు జీవం పోయాలి

- కె.శ్రీనివాస్ తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అంతరించి పోతున్న గ్రామీణ ప్రజా కళారూపాలకు,ప్రజల పాటలకు జీవం పోసే విధంగా సమగ్ర కళా విధానం ప్రకటించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజానాట్యమండలి(సీపీఐ అనుబంధం) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం యస్.సంతోష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కళా రంగానే నమ్ముకుని జీవిస్తున్న కళాకారుల కుటుంబాలు ప్రభుత్వ ఆదరన కొరవడి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో జీవిస్తున్నారని.కుటుంబ పోషన భారమై ఆత్మహత్యలకుపాల్పడిన ఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంస్కృతికసారథి ఉద్యోగ భర్తీలో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. కనుక ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సమగ్ర శాసనం తెచ్చి కళాకారుల సంక్షేమానికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ కళలను వెలికి తీసేందుకు ఆగస్టు 7న హైద్రాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో అన్ని రకాల కళారూపాలతో ప్రజా కలల పండగ కార్యక్రమం తెలంగాణ నిర్వహి స్తున్నామన్నారు. కావున ఉమ్మడి జిల్లా కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని కళా రూపాలు ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ, తెలంగాణ ప్రజానాట్యమండలి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి యస్.సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పి.విజయుడు, వనపర్తి జిల్లా అధ్యక్షులు గోపాల్, సీనియర్ నాయకులు టి.నరసింహ,రాష్ట్ర సమితి సభ్యులు వాసు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | జూలై 29, 2024 | www.navatelangana.com

ఘనంగా హజ్రత్ మౌలానా ఉర్సు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణం శివాజీనగర్‌లో గల హజ్రత్ సయ్యద్ మౌలానా సాహెబ్ దర్గా ఉర్సు శనివారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఉత్సవాల సందర్భంగా గంధోత్సవం నిర్వహించి ఫాతేహాలు సమర్పించారు. రాత్రి ప్రముఖ ఖవాలి గాయకుడు గఫూర్ భక్తి గేయాలు ఆలపించారు. ఆదివారం ఫతేహాలు నిర్వహించి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఇక్బాల్ బిన్ సయ్యద్, కమరుద్దీన్ సయ్యద్, జావిద్ బాబుబియ , మక్బుల్ , ఫయాజ్, హసీం, అజమతుల్లా, సోయబ్ ,రియాజ్ అలీ, మత పెద్దలు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో కొడిపీర్ల ఉత్సవాలు



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని రాజా వీధిలో కొలువుదీరిన కొడిపీర్ల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. కోట వీధిలోని మసీదులో ఈమామే మౌలాలి, ఇమామే జలాలి, ఇమామే ఖాసీం, ఇమామే హసన్ ఆలం పీర్లను ప్రతిష్ఠించారు. ఆదివారం గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో స్థానికులు, భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సాయంత్రం పీర్ల ఊరేగింపు నిర్వహిం చారు. సోమవారం సాయంత్రం పీర్లను ఊరేగించి నిమజ్జనానికి తరలించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పీర్ల ఊరేగింపు తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తారని తెలిపారు.

జూరాలకు పోటెత్తిన సందర్శకులు



బారులు దీరిన వాహనాలు


- 42 గేట్లు ఎత్తివేత
- శ్రీశైలం వైపు కృష్ణమ్మ పరవళ్లు
- చూసేందుకు తరలొచ్చిన జనం
- అధికారులు హెచ్చరిస్తున్నా.. ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వరప్రదాయనిగా పేరుగాంచిన జూరాల ప్రాజెక్టుకు ఆదివారం ఎగువ ప్రాంతం నుంచి వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు 42 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలుంతుడడంతో కృష్ణమ్మ పరవళ్లుతొక్కుతూ శ్రీశైలం వైపు పరుగులు పెడుతోంది. కృష్ణమ్మ అందాలు తిలకించేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి సందర్శకులు తరలొచ్చారు. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 318.510 మీటర్లు కాగా ప్రస్తుత నీటి సామర్థ్యం 317.49 మీటర్లు. ఎగువ నుంచి 3,10,000 క్యూసెక్కు నీళ్ల వరద ప్రవాహం ద్వారా జూరాల ప్రాజెక్టుకు చేరుతుండగా, 42 గేట్లు ఎత్తి 3,1,000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో శ్రీశైలం ప్రాజెక్టువైపు వరద పరుగులు పెడుతోంది. జూరాల ఎగువ జల విద్యుత్ కేంద్రంలో ఐదు యూనిట్ల ద్వారా 195 మెగావట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. అదేవిధంగా ప్రాజెక్టుకు కుడి, ఎడమ కాలువలకు నీటిని వదులుతున్నారు. దీంతో ప్రాజెక్టు కుడి, ఎడుమ కాలువల ఆయకట్టు రైతులు పంటల సాగుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు.



డ్యాంపై ప్రమాదకర ప్రాంతంలో చిన్నారులు



డ్యాం దిగువన నీటి ప్రవాహ వద్ద యువకులు..

ఆదివారం సెలవు కావడంతో జూరాల ప్రాజెక్టు సంద ర్శనకు ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి సందర్శకులు తరలి వస్తున్నారు. దీంతో జూరాల పరిసర ప్రాంతం రద్దీగా మారింది. డ్యాం పొడువనా సందర్శకులు తిరుగుతూ నీటి ప్రవాహాన్ని తిలకిస్తుండడంతో డ్యాంపై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నీటి ప్రవాహానికి దగ్గరకు ఎవరు వెళ్లకుండా అమరచింత ఎస్సై నరేష్, ఆత్మకూరు సీఐశివకుమార్ ముళ్ల కంచెను ఏర్పాటు చేశారు. అయినా సందర్శకులు నీటి ప్రవాహానికి దగ్గరగా, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు దిగుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు సందర్శకులను హెచ్చరిస్తున్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి

- మృత దేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన



అంబులెన్స్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

నవతెలంగాణ -పెబ్బేరు

ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణీ మృతి చెందిన ఘటన పెబ్బేరు మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లె గ్రామానికి చెందిన పుష్పలత (23) చిన్నదగడకు చెందిన ఎల్లస్వామితో ఎనిమిది నెలలక్రితం వివాహం జరిగింది. ఆమె ప్రస్తుతం నాలుగు నెలల గర్భిణి. ప్రతి నెలా పెబ్బేరు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకునేది. కాగా శనివారం రాత్రి కడుపులో నొప్పి వస్తుందని తెలపడంతో కుటుంబ సభ్యులు ఆమె ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకునే ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. ఆ సమయంలో వైద్యులు లేకపోవడంతో సిబ్బందే గర్భిణికి వైద్యం అందించారు. ఆదివారం తెల్లవారుజామున ఆసుపత్రికి వచ్చిన వైద్యుడు అమెను పరీక్షించి పరిస్థితి విషమంగా ఉంది కర్నూల్ ఆస్పత్రికి తరలించాల్సిందిగా సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు కర్నూలు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి రెండు గంటల క్రితమే మృతి చెందినట్లు తెలిపారు. పెబ్బేరు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి చెందిందని మృత దేహాన్ని అంబులెన్స్‌లో పెబ్బేరు ఆసుపత్రికి తీసుకువస్తుండగా పెబ్బేరు బైపాస్ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు మృత దేహాన్ని పీజేపీ క్యాంపు వద్దకు తరలించి ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు ఆస్పత్రి నిర్వాహకులు, మృతురాలి బంధువులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీలోని 1వ వార్డు అంబేద్కర్ నగర్‌కు చెందిన గడ్డమిది శాంతన్న అనారోగ్యంతో మృతి చెందాడు విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సానుభూతి వ్యక్తం చేసి దహన సంస్కారాల కోసం ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేయాలని స్థానిక నాయకులకు సూచించారు. కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ అక్కమ్మ, యుగేందర్ రెడ్డి, వినయ్ రాజు,చిట్టెమ్మ తదితరులు శాంతన్న కుంటుంబ సభ్యులను పరామర్శించి నగదు అందజేశారు.

బాధిత కుటుంబాలకు మాజీ జెడ్పీటీసీ పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన బోయ పెద్ద పెంటన్న, హరిజన్ చిన్న బుచ్చన్న బార్య శంకరమ్మ శనివారం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుంబా లను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వంగూరు విజయేందర్ రెడ్డి, నాయకులు కరగడ్డ మల్లేష్, కరుణాకర్ రెడ్డి, బోయిని శ్రీను, తదితరులు ఉన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

నవ తెలంగాణ -ఆత్మకూరు



ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి బావిలో పడి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు మదనాపురం మండల పరిధిలోకి వచ్చే స్కూలు గుట్ట తండాకు చెందిన దాసునాయక్ (40) శనివారం మధ్యాహ్నం తన పొలం సమీపంలో గల బావిలో నీరు తాగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. దాసునాయక్ సాయంత్రం వరకు ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు వివిధ ప్రదేశాల్లో వెతకగా ఆదివారం బావిలో మృత దేహాన్ని గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి భార్య జేజ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి

- గిరిజనులను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బాల్యనాయక్

నవతెలంగాణ- పాన్‌గల్

పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో బాబు నాయక్ అధ్యక్షతన సంఘం విస్తృస్తాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బాల్య నాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. వనపర్తి జిల్లాలో గిరిజన రైతులు 1500 ఎకరాలు పోడు భూములు సాగు చేసు కుంటుండగా ప్రభుత్వం కేవలం 250 ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇచ్చారన్నారు. పాన్‌గల్ మండలంలో 200 ఎకరాలు ఉండగా ఒక ఎకరానికి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 2020 నుంచి 2024 వరకు రుణాలు అందజేసేందుకు 371 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినా ఒక్క లబ్దిదారుడికి కూడా రుణాలు ఇవ్వలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం జిల్లాలో 40 తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసినా ఆ గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీగా గుర్తించలేకపోయారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో గిరిజనులకుముండి చేయి చూపించాయని విమర్శించారు. ప్రభుత్వాలు గిరిజనులకు ఉపాధి చూపకపోవడంతో డెబ్బై శాతం మంది వలస లు వెళ్లారన్నారు. ఆగస్టు ఒకటి నుంచి 20 తేదీ వరకు గిరిజన సంఘం బృందాలు జిల్లాలోని తండాలను సందర్శించి గిరిజనుల స్థితి గతులపై సర్వే నిర్వహించి నివేదిక తయారుచేసి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకురాలు చిట్టెమ్మ, నాయకులు బాబు నాయక్, రవి నాయక్ , బాలు నాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పసుపుల, పాన్‌గల్ బ్రాంచ్ కెనాల్‌కు నీటి విడుదల

నవతెలంగాణ -కోడేరు

మండలంలోని పసుపుల పాన్‌గల్ బ్రాంచ్ కెనాల్‌కు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, లక్ష్మితో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పంటలకు సాగునీరు అందిం చేందుకు కృత నిశ్చయంతో ఉందన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం రెండో లిప్టు జొన్నల బొగుడ రిజర్వాయర్ నుంచి మూడో లిఫ్ట్ గుడిపల్లి రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన కాల్వకు అనుసంధానంగా ఉన్న పసుపుల పాన్‌గల్ బ్రాంచ్ కెనాల్ ద్వారా కోడేరు, పానగల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు కాలువల ద్వారా సాగు అందుతుందన్నారు. రైతులు సాగు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కేఎల్ఐ సాగునీటికి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు

ఆలయంలో వరస చోరీలు - గ్రామస్తుల ఆందోళన



నవతెలంగాణ -పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో పురాతన రామలింగేశ్వర స్వామి ఆలయంలో వరుస చోరీలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయం గోపురానీ దుండగులు అపహరించారు. ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల వివరాల మేరకు సురభి వంశస్తుల కాలంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన రామలింగేశ్వరస్వామి ఆలయం శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో మునిగిందని అక్కడినుండి గ్రామస్తులు ఎగువ ప్రాంతాలకు వచ్చి తమ ఆవాసాలను ఏర్పరుచుకున్నామని అలాగే పురాతన రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని కూడా ఇక్కడికి తరలించి పునర్ని ర్మించినట్లు తెలిపారు. ఆలయంలో దుండగులు వరస చోరీలకు పాల్పడుతున్నారన్నారు. ఆలయం పైనున్న గోపురాన్ని దొంగిలించినట్లు తెలిపారు. గోపురం ఎంత ప్రసిది చెందిందన్నారు. ఆలయంలో వరస చోరీలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి గోపురాని అపహరించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో అధ్యాపకులు

నవతెలంగాణ -తెలకపల్లి

మండల కేంద్రంలోని సీఎల్ ఆర్ విద్య సంస్థలో ఇంటర్మీడియట్ 2004-06 విద్యా సంవత్సర విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య బోధన చేసిన అధ్యాపకులు నారాయణరెడ్డి, నరసింహచారి, సత్యం, వెంకటయ్య, మోహన్, విద్యాసంస్థ కరస్పాండెంట్ విరాజ మహేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ మర్యాద ప్రకాష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులు అంది వచ్చినా అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని సమాజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పర మేశ్వర్, విజేత, మాధవి, ఉమా, శ్రీహరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ డాక్టరేట్ అందుకున్న రమేష్‌రెడ్డి

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన సి.రమేష్‌రెడ్డి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి ఆదివారం గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. న్యూ ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రపంచ శాంతి సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ పర్వీందర్ సింగ్, న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ విపిన్ గౌర్ చేతుల మీదుగా రమేష్ రెడ్డి డాక్టరేట్ అందుకున్నారు. రమేష్ రెడ్డి అనేక సంవత్సరాలుగా రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవలో, శాంతి ప్రమాణాలలో విశేష సేవలందించి, తన కృషితో అనేక మందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవలకు గుర్తింపుగా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ ఈ గౌరవ డాక్టరేట్ అందజేసింది. కార్యక్రమంలో యూ నివర్సిటీ ఛాన్సలర్, ఇతర ప్రతినిధులు సి రమేష్ రెడ్డిని అభినందించి సత్కరించారు.



ఘనంగా కోట మైసమ్మ బోనాలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఆషాడమాసం సందర్భంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలో కోట మైసమ్మ బోనాలు పండగ ను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనం కుండలను అందంగా అలంకరించుకొని డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఊరేగుతూ కోట మైసమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పిల్లా పాపలను చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | జూలై 29, 2024 | www.navatelangana.com

సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలి



నవతెలంగాణ - కందనూలు

తోటి పూర్వ స్నేహితులకు ఆపదలో సహాయ సహకారాలు అందించడంతో పాటు విద్యను అభ్యసించిన కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ,1992-94 సంవత్సరంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వివిధ ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న దాదాపు 50 పూర్వ మంది విద్యార్థులు హాజరయ్యారు. వ్యక్తిగత పరిచయ కార్యక్రమంతో పాటు అధ్యాపకులతో వారికున్న సన్నిహిత్యాన్ని పంచుకోవడంతో పాటు ఆటపాటలతో ఉత్సాహ పూరిత వాతావరణంలో జరుపుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడడానికి ఉద్యోగాలలో విధులు నిర్వహించడానికి కళాశాల విద్య ఎంతో దోహదం చేసిందని కొనియాడారు.

పోరాటాల వీర వనిత చాకలి ఐలమ్మ : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - వంగూరు

పోరాటాల వీర వనిత చాకలి ఐలమ్మ అని అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వెనుకబడిన తరగతుల్లో సామాజిక చైతన్యం రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమను యావత్ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. ఐలమ్మ పోరాటాల ఫలితంగానే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ పాలనను దహించివేసిందన్నారు. నాలుగు వేల మంది అమరుల త్యాగాలతో తెలంగాణ చరిత్ర తిరగరాసిందని, 10లక్షల ఎకరాల భూ పంపిణీకి ఆమె పోరాటమే నాంది పలికిందన్నారు. ఐలమ్మ ఆశయసాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ, మున్సిపల్ చైర్మన్ కల్వకుర్తి ఎడ్మ సత్యం,ఉప్పల వెంకటేష్ , రజక సంఘం నాయకులు అంకు సురేందర్ మేకల కృష్ణయ్య రాజన్న రాజు రజక సంఘం జిల్లా నాయకులు బీసీ సంఘాల నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నవ తెలంగాణ - వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా వెల్దండ మండలానికి చెందిన బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరితో పాటు సోషల్ మీడియా కన్వీనర్ గుత్తి బాలకృష్ణ,ఈదులపల్లి శ్రీనివాస్‌లను వెల్దండ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి అరెస్టులు ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాలరాయడమే అవుతుందనన్నారు. అసెంబ్లీ ఎన్నికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేకసార్లు ఆరు గ్యారంటీలు సోనియమ్మ ఇస్తే, ఏడవ గ్యారంటీ "ప్రజాస్వామిక పాలన" అందించే బాధ్యత నాదని అనేక సార్లు ఎన్నికల ప్రచారంలో వాగ్దానాన్ని చేశారని అధికారంలో కి రాగానే ఏడవ గ్యారంటీని తుంగలో తొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. ఇలాంటి అరెస్టులు బీఆర్ఎస్ పార్టీని గాని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవని అన్నారు.

పాఠశాల అభివృద్ధికి కోసం పూర్వ విద్యార్థుల సమావేశం



నవతెలంగాణ - అచ్చంపేట

అమ్రాబాద్ మండలంలోని మాధవానిపల్లి గ్రామంలో పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ విద్యా ఉద్యమం వ్యవస్థాపకులు గాజుల వెంకటేష్ మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుందని, దానికి అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్య తగ్గడం జరుగుతుందని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే పాఠశాల మూత పడుతుందని, పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మనం అక్షరాలు నేర్చుకున్న పాఠశాలకు కావాల్సిన వనరులను సమకూర్చి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులను కోరుకుందాం అన్నారు. దాని కోసం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి, ఈ పాఠశాలలో చదివి ఉద్యోగాలు పొందిన వారి నుంచి చందాలు వేసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లయ్య, పూలే అంబేద్కర్ సంఘం నాయకులు రామస్వామి, అవుట పర్వతాలు , గ్రామ పెద్దలు రఘుపతి కుంద లింగం, యువకులు మోటమారి మోహన్, మోటమారి వెంకటేష్, గాజుల శంకర్, పెర్మల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేయడం సరికాదు..

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి



నవ తెలంగాణ -వంగూరు

ప్రజా సమస్యలపై అడిగితే అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గంనికి ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి రాకతో ముందస్తుగానే సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు అవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే తప్పించని అన్నారు. అరెస్టులు చేయడం సరియైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ

- హాజరైన మంత్రులు ,ఎమ్మెల్యేలు,కుటుంబ సభ్యులు

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొట్ర ఎక్స్ రోడ్ లో ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి కాంస్యా విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులు , రాష్ట్ర మంత్రులు దామోదర రాజా నరసింహా, జూపల్లి కృష్ణారావు , ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి , వంశీకృష్ణ , రాజేష్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి శ్రీహరి ,అనిరుద్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బటన్ నొక్కి జైపాల్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, స్థానిక నాయకులు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ సింగల్ విండో చైర్మన్ సంజీవ్ యాదవ్, నాయకులు జంగయ్య యాదవ్, పర్వత రెడ్డి , శాన్ వాజ్ ఖాన్ , అలీ , రాజు యాదవ్ , రవీందర్ రావు, శేఖర్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






గ్రామ సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ(ఎం)



తెలకపల్లిలో..



కొల్లాపూర్‌రూరల్‌లో..

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలంలోని ముక్కిడి గుండం గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బీ శివ వర్మ, గ్రామ కార్యదర్శి బీ బాలపేరు మాట్లాడుతూ గ్రామంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు వేయాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలి, రోడ్లపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ట్యాంకులను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అటవీ భూములు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి, ధరణిలో పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలి, లవణి పట్టా భూములకు అస్సైన్లోపట్టా మార్పిడి చేయాలి, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇద్దరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో ప్రజలకు అనారోగ్య సమస్యలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, దోమలకు ఫాగ్ స్ప్రే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి చంద్ర నాయక్, తార సింగ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాగర్ కర్నూలు జిల్లా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినటువంటి ప్రజా సమస్యల అధ్యయంలో భాగంగా మండల కేంద్రంలోని నాల్గవ వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న అండర్ డ్రైనేజీ వ్యవస్థను సీపీఐ(ఎం) పార్టీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగునీరు సీసీరోడ్ల పైనే పారుతుండడంతో కాలనీ ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలబారిన పడి అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య గత రెండు సంవత్సరాలుగా నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 22 నుండి 31 వరకు అనేక గ్రామాల్లోని నెలకొన్న సమస్యలు అధ్యాయనం చేస్తున్నామని మిషన్ భగీరథ మంచినీటి సరఫరా సక్రమంగా లేక కలుషితమైన నీరుని తాగాల్సి వస్తుందని అదేవిధంగా గ్రామాల్లో వీధిలైట్ల సమస్య ఉండడంతో రాత్రి వేళలో బయటకు వచ్చినప్పుడు విషసర్పాల బారినపడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో మురుగు కాల్వల మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలమయ్యాయని విమర్శించారు. పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం విచారించదగ్గ విషయం అన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాలను సందర్శించి సమస్యలు వెంటనే గుర్తించి పరిష్కరించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మండల కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు విజయగౌడ్, సభ్యులు కాశన్న ,రామకృష్ణ ,కాలనీ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలంలోని కొండూరు గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ దాదాపు 200 మందికిపైగా రైతుల భూములు ఒక రైతు పేరు మీద భూమి ఉంటే వేరొక రైతు సాగులో ఉన్నారన్నారు. ఈ భూములను సర్వేయర్ తో సర్వే చేయించి మోక పంచనామా చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. తూముకుంట వాగు నుంచి కొండూరు ఊర చెరువు వరకు కాలువ నిర్మాణం చేసి రైతులకు సాగునీరు అందించాలని, ఈ కాల్వ కింద 600 ఎకరాల సాగు భూమి ఉందని వారన్నారు. జెడ్పీహెచ్ఎస్ నుంచి కొత్త కుంట వరకు లెవెన్ కేవీ విద్యుత్ తీగలు గ్రామ నడివీధుల్లో ఉన్నాయని , వాటిని తొలగించి వేరే మార్గం నుంచి విద్యుత్ లైన్ ఇవ్వాలన్నారు. అలాగే బీమా కాలువ తూముకుంట తండా దగ్గర తెగిపోయి నీరు రావడంలేదని , గత ఐదు రోజుల నుంచి జూరాల ప్రియదర్శిని కాలువ నుంచి నీళ్లు వదిలిన ఇప్పటివరకు చివరి ఆయకట్టకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి చివరి ఆయకట్టకు నీళ్లు వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, శాఖ కార్యదర్శి ఎల్లా గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, కురుమయ్య, జయమ్మ, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి : కేవీపీఎస్



నవతెలంగాణ - బల్మూరు

వసతి గృహాలలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చెంచుగూడెం, మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ ఉన్నత పాఠశాల, బాలికల వసతి గృహం, ఎస్సీ బాలుర వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ కూడా సంబంధిత సిబ్బంది మెనూ పాటించడం లేదని నాణ్యత లేని భోజనం పెడుతున్నారని, విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న సంబంధిత వార్డెన్లు చూస్తున్నారు. కానీ అధికారులకు తెలియజేయడం లేదని ఆరోపించారు. ఆదివారం కావడంతో విద్యార్థులతో అనేక చాకిరి పనులు చేయించడం కనిపించిందని, విద్యార్థులకు ఈ విషయాల పట్ల అవగాహన కల్పించినట్లు తెలిపారు.

మండలంలో ఉన్న ఎస్సీ బాలుర, బీసీ బాలికల , కస్తూర్బా గాంధీ బాలికల , చెంచుగూడెంలో ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలో సర్వే నిర్వహిం చారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్ మాట్లాడుతూ బల్మూరు మండలంలో ఉన్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ పాండు నాయక్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని, మండలంలో ఉన్న ఎస్సీ హాస్టల్ ఆవరణలో వాడెన్ పిల్లల చేత గడ్డి పీకిస్తూ పని చేపిస్తున్నారుకేవీపీఎస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నగా మెనూ ప్రకారంగా భోజనం అందివ్వట్లేదని స్నాక్స్ అందువట్లేదని ప్రశ్నించగా వార్డెన్ అహంకారంతో జిల్లా అధికా రులకు ఫిర్యాదు చేసుకోమని మాట్లాడతా ఉన్నాడని, నాణ్యతమైన భోజనం అందించకుండా చింత పులుసులతో సాంబార్లతో భోజనం వడ్డిస్తున్నా రన్నారు. తక్షణమే జిల్లా అధికారులు హాస్టళ్లను సందర్శించి వార్డెన్ పాండు నాయక్‌పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

అంధునికి దుస్తుల పంపిణీ



నవతెలంగాణ- తెలకపల్లి

అంధునికి దుస్తులు వితరణ చేసి ఔదార్యం చాటుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకున్నది.మండల కేంద్రానికి చెందిన నిరుపేద యాచక అంధుడు చంద్రయ్యకు ఆదివారం సీఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వీ రాజమహేందర్‌రెడ్డి,కూతురు ఉంద్యాల శ్రీనికలు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యాచక అంధుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మాసూమ్ బాబా 39వ ఉర్సు



నవతెలంగాణ - పెంట్లవెల్లి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రస్తుత నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం గ్రామంలో ఉండేటటువంటి మాసం బాబా దర్గా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంత పేరుగాంచింది. ఆదివారం గంధోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం దీపోత్సవం అనంతరం ధార్మిక గురువుల ప్రసంగాలు, ఖావాలీ కార్యక్రమాలు చేపడతామని దర్గా కమిటీ చైర్మన్ సయ్యద్ వలి మొహుద్దీన్ తెలిపారు. గందోత్సవం దీపోత్సవాన్ని కనులారా చూడటానికి ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా నుండి కాకుండా కర్నూలు హైదరాబాద్ ప్రాంతాల నుంచి కూడా జనాలు అధిక సంఖ్యలో పాల్గొంటారని దర్గా కమిటీ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు సయ్యద్ నసురుద్దీన్, సయ్యద్ కి జరుద్దీన్, సయ్యద్ గౌస్ మొహుద్దీన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 39వ ఉర్సు మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రేషన్ సరుకులు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలి

- సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్



నవతెలంగాణ - కందనూలు

చౌకధర దుకాణం ద్వారా ప్రతి పేదవారికి అన్నీ నిత్యావసర సరుకులు అందించి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో ప్రారంభించిన రేషన్ దుకాణాలలో ప్రస్తుతం చాలా ప్రాంతాలలో బియ్యం మాత్రమే ఇస్తున్నారని సామాజిక ఉద్యమ కారుడు వావిలాల రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. చింతపండు, కారం, ఉప్పు, గోదుమలు, వంటి 9 నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం లేదని, దీంతో పేద ప్రజలు బహిరంగ మార్కెట్లో ఎక్కువ డబ్బులు పెట్టి కొనలేక, రేషన్ దుకాణంలో మిగతా సరుకులు ఇవ్వలేక సామాన్య ప్రజలు పస్తులు వుండే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో ఫామాయిల్, కంది పప్పు,గోధుమలు ఇవ్వకుండా నిలుపుదల చేశారు.రేషన్ సరుకులతో జీవనం గడిపే పేదవారు అర్థాకలిలో మిగిలి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆకాశాన్నంటిన ధరలతో బీద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చౌకధర దుకాణాలలో ఎప్పటిలాగే అన్నీ సరుకులు పంపిణీ చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తాం

- విద్యార్థుల పట్టించుకోని వార్డెన్స్ ను సస్పెండ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండీ సయ్యద్

నవతెలంగాణ -అచ్చంపేట

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండీ సయ్యద్ హెచ్చరించారు. సంక్షేమ హాస్టల్లో సమస్యల అధ్యయనం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ బృందం సర్వే చేశారు. అందులో భాగంగానే ఆదివారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంను సందర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యత భోజనం అందడం లేదన్నారు.

పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. సాయంత్రం రాత్రి వేళలో దోమల బెడదతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. వసతులు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పాలకులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు స్నానపు గదులు, సరిపడా బాత్రూంలు లేవని వాపోయారు.విద్యార్థులు అనారోగ్యానికి గురైతే పట్టించు కునే వారు కరువయ్యారన్నారు. వార్డెన్ సమయ పాలన పాటించడం లేదని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహి స్తున్న వార్డెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శివ, సతీష్,రాజు, ఇబ్రహీం, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
సోమవారం | జూలై 29, 2024 | www.navatelangana.com



ఎల్‌ఓసీ లెటర్ అందజేత

నవతెలంగాణ - ధరూర్

మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 75 వేల ఎల్‌ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండలంలోని పాగుంట గ్రామానికి చెందిన ఆనంద్ కుమార్‌కు మంజూరైన ఎన్ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, కాంగ్రెస్ నాయకులు చక్రపాణి రెడ్డి, కురుమన్న సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటిని అందించేందుకు చర్యలు

- ఎంపీడీఓ ధనుంజయగౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామంలో మంచినీటిని అంచేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ పేర్కొన్నారు. ఆరు రోజులుగా రంగు మారిన నీరే దిక్కు అనే వార్త ఆదివారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైంది. దీంతో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ స్పందించి మిషన్ భగీరథ సిబ్బందితో మాట్లాడి రంగు మారిన నీళ్లు రాకుండా మంచినీరు వచ్చేటట్లు చూస్తానని పేర్కొన్నారు. రంగుమారిన నీళ్లు ఎందుకు వచ్చాయో సంబంధిత అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా ..

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు



నవ తెలంగాణ - గట్టు

బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు అండగా ఉంటాం అని జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఆదివారం కేటీదొడ్డి మండలంలోని చింతలకుంట, సోంపురం, మల్లాపురం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా తనను సంప్రదించాలని అని అన్నారు. గద్వాల్ నియోజకవర్గ పార్టీ నాయకులు , కార్యకర్తలు లనూ కలిసి ,వారికి భరోసా కల్పించారు. భవిష్యత్ మనదేనని... కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని అన్నారు... భవిష్యత్తులో గద్వాల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. నడిగడ్డ ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, రాజు నాయుడు, బాసు గోపాల్, వీరేష్, కిష్టప్ప, ధనుంజయ్, ఎల్లయ్య గౌడ్, రఘు రెడ్డి, తాయప్ప, ఈరన్న, గోవిందు, సురేందర్, మహబూబ్ సబ్, ఆంజనేయులు, తిక్కన్న, భీమయ్య , చిన్న ఆంజనేయులు, రవి, మల్దకల్, నర్సింహులు, వివిధ గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

గట్టు : ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పరిషత్ పాఠశాల గట్టు ప్రధానోపాధ్యాయుడు నల్లారెడ్డి , ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు పరశురాం ఆదివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. మండలంలోని చదువు మధ్యలో మానేసిన విద్యార్థులకు పాఠశాల వెళ్లలేక పోయినా చదవడం, రాయడం వచ్చిన వారికి ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ 2024- 25 విద్యా సంవత్సరంకు అడ్మిషన్ పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 10వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మక్తల్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెంచిన ఘటన మక్తల్ సమీపంలోని దండు క్రాస్ రోడ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన రమేశ్ స్థానిక తహసీ ల్దార్ కార్యాలయం దగ్గర సోడా బండి నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా దండు క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ రమేష్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు.

డీఆర్ వీరప్పకు ఘన నివాళి



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రానికి చెందిన డీఆర్ వీరప్ప 30 వర్ధంతి సందర్భంగాఆయన మనుమడు డీఆర్ శ్రీహర్ష ఆదివారం నివాళు లర్పించారు. ధరూర్ జెడ్పీహెచ్ఎస్ వద్ద ఉన్న స్వర్గీయ డీఆర్ వీరప్ప విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంకట దేవన్న , రాములు , శ్రీనివాస్ , లాజర్ , టైలర్ చిన్న, తిమ్మప్ప ,సురేష్ , జునైద్ ఖాన్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను అరెస్ట్ చేయాలని ధర్నా

నవ తెలంగాణ - నారాయణపేట

మక్తల్ పపట్టణంలో గణేష్ విగ్రహాల విధ్వంసం కేసులో నిందితులను ఇంతవరకు గుర్తించకపోవడం, అరెస్టు చేయకపోవడాన్ని నిర సిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నారాయణపేటలోని సత్యనారాయణ చౌరస్తాలో ఆదివారం ధర్నా నిర్వహించారు. పోలీ సులు నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల మనోబావాలను దెబ్బతీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని , ఈ ప్రభుత్వం రాజకీయాలు చేస్తున్నాదని అన్నారు. ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతింటే ఆఘమేఘాల మీద స్పందించే పోలీసులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. దుండగులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి బజరంగ్ దళ్ జిల్లా శాఖ అధ్యక్షులు వడ్ల శ్రవణ్ కుమార్ అధ్యక్షత వహించక వక్తలుగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, వీహెచ్‌పీ పట్టణ, జిల్లా శాఖల అధ్యక్షులు డాక్టర్ క్యాతన్ రఘునాథ్, నీలగిరి రావు కాంబ్లే, ఆర్ఎస్ఎస్ నాయకులు మరాటి వెంకట్రాములు, హిందువాయిని ఇన్‌చార్జ్ పల్లా రాఘవేందర్, సంఘ్ పరివార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన



మక్తల్ : మక్తల్ పట్టణంలో 150 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆదివారం స్థలాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ ఏఈ సాయికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు కనీసవేతనం అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్రనాయకులు కిల్లె గోపాల్



నవ తెలంగాణ - నారాయణపేట

పేద ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హైస్కూల్‌లో నిర్వహించిన ఆశావర్కర్ల శిక్షణ తరగతులకు ఆశా యూనియన్ జిల్లా అధ్య క్షులు బాలమణి అధ్యక్షత వహి ంచారు. ఈ సందర్భంగా సీఐ టీయూ రాష్ట్ర నాయకులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రాణులకు తెగించి ఆశా వర్కర్లు వైద్య సేవలు అందించారని వారి సేవలను కొని యాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు రూ.18 వేలు

చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికోద్యమ చరిత్ర , సీఐటీయూ విశిష్ట తపై బోధించారు. ఈ కార్యక్రమంలో సీఐ టీ యూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజు, ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరమ్మ, యూని యన్ జిల్లా నాయకులు శశికళ, అనురాధ, గుండుమాల్ రాధిక, పద్మ, అనురాధలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లు తయారు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

- దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నవారిని ఉపేక్షించొద్దు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలో కల్తీకల్లు మాఫియా ఆగడాలు రోజురోజుకు శృతి మించుతున్నాయని ప్రమాదకరమైన మత్తు పదార్థాలకు ప్రజలను బానిసలు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని కేవలం డబ్బు సంపాదననే ధ్యేయంగా ప్రజలను మత్తుకు బానిసలను చేస్తున్నారని కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిని ఉపేక్షించకుండా అధికారులు వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారి వెనకాల ఎవరున్నా ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల అండదండలతో కల్తీకల్లు తయారు చేస్తున్నట్లుగా పత్రికల్లో కథనాలు వస్తున్నాయని అధికారులు సమగ్రమైన విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా జిల్లాలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహిస్తున్నా కల్తీకల్లు తయారు చేయడం మానుకోవడం లేదని, నిషేధిత మత్తు పదార్థాలు కలపడంతో ప్రజలు కల్లుకు బానిసలవుతున్నారని, కల్లు దొరకని సందర్భాలలో వింత చేష్టలు చేస్తూ పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారని, గతంలో కరోనా సందర్భంలో కూడా ఇలాంటి అనేక సంఘటనలు జరిగాయని అన్నారు. అధికారులు సమగ్రమైన విచారణ జరిపి కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామితో పాటు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేరు నరసింహ, నాయకులు గజేంద్ర, ఆది తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



నవ తెలంగాణ - మక్తల్

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఆపిల్ చాలెంజర్స్ హైస్కూల్ సంగంబండ రోడ్ మక్తల్‌లో ఆదివారం 30 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ సంఘం పదోన్నతుల కోసం పోరాటం చేయడం జరిగిందని, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీల భర్తీకి పోరాటాలు చేయాలని, 317 జీవోపై పోరాటాలు చేయడం జరుగుతుందని, డీఏ చెల్లించేందుకు , పీ ఆర్ ఓ సాధనకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు వారి అనుభవాలను తెలియజేస్తూ సన్మానించినందుకు సంఘంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ టీ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రామ్‌గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. శ్రీనివాస్‌లు, మండల అధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు, కార్యదర్శి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

'రేపటి జిల్లా సదస్సు జయప్రదం చేయండి'



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈనెల 30 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు గద్వాల లోని వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో భారత్ మాల రోడ్డు నిర్వాసిత రైతుల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాసిత రైతులు అంపేష్, అనంత రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తెలిపారు. ఆదివారం గద్వాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో భారత్ మాల ఆరు వరసల రహదారిలో భూములు కోల్పోయిన రైతుల పట్ల ప్రభుత్వము, జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రెండు సంవత్సరాలు అయినా సమస్య పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. నిర్వాసిత రైతులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం వెంటనే ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి రెండవ విడతలో ఇచ్చిన ట్లుగా రైతులందరికీ నష్టపరిహారం పెంచి ఇవ్వాలని, భారత్ మాల రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని, బావులు, బోర్లు, పైపులైన్లు మరియు చెట్లు నష్టపోయిన రైతులకు కూడా నష్టపరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని భారత్ మాల రోడ్డు నిర్వాసిత రైతులందరూ హాజరు కావా లని కోరారు. ఈసమావేశంలో నిర్వాసిత రై తులు అంపేష్, అనం తరెడ్డి, శేఖర్, పాల నరసిం హులు, పూజారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల దర్శించుకున్న ఎండోమెంట్ ట్రిబ్యూనల్ చైర్మన్



నవ తెలంగాణ - అలంపూర్

ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర్ల ఆలయాలను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్‌రావు ఆదివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బల్గెర గ్రామానికి చెందిన గంగన్న గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి, గంగన్న పార్థీవ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నూరు పాషా, ఏల్లం దొడ్డి రాజు నాయుడు, మాజీ సర్పంచ్ సామేలు, బాసు గోపాల్, మాచర్ల లోకేష్, రాజు, రాముడు, పొగాకు ఈరన్న నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీ ప్రవేశాలకు .. నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ - నారాయణపేట

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ (బీఏ/బీకాం/బీఎస్సీ) కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు స్టడీ సెంటర్ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల సమన్వయకర్త భాస్కర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా అడ్మిషన్ పొందే విద్యార్థులు ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, ఒకేషనల్ అదేవిధంగా 10o2 కోర్సు పాస్ అయి ఉన్నచో అడ్మిషన్ పొందేందుకు అర్హులు, ఈ అడ్మిషన్ పొందేందుకు చివరి తేదీ ఆగస్టు 18 లోపు అడ్మిషన్ పొందాలని పేర్కొన్నారు. మిగతా వివరాలకు స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని కోరారు.

వ్యా.కా.స జిల్లా కమిటీ ఎన్నిక





నవ తెలంగాణ - అలంపూర్

వ్యవసాయ కార్మిక సంఘం (వ్యవసాయ కార్మిక సంఘం) జోగులాంబ గద్వాల జిల్లా నూతన కమిటీని ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. జిల్లా అధ్యక్షులుగా రేపల్లె దేవదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజు ఎన్నికయ్యారు. తమను జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకుగాను వారు ఆ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ కార్మికుల సమస్యలతో పాటు, పేద, బడుగు, బలహీన బలహీన వర్గాల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

మండల కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - ఊట్కూర్

వీర శైవ లింగయత్ లింగ బలిజ మండల నూతన కమిటీ గౌరవాధ్యక్షులు ఏ ప్రభు లింగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షులుగా హరి కేరి జగదీష్, ప్రధాన కార్యదర్శిగా కోరి పవన్ కుమార్ , కోశాధికారిగా కే. సురేష్ లింగం, ఉపాధ్యక్షులుగా కోరి బసంత్ కుమార్, కార్యదర్శిగా అవుటి నాగభూషణం , ప్రచార కార్యదర్శిగా డీ. అనిల్ , సలహాదారులుగాఅవుటిబసవరాజ్,అంగడిరాజశేఖర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

యువజన మండల కమిటీ ఎన్నిక

యువజన మండల కమిటీ అధ్యక్షులుగా అంగడి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా విజయకుమార్ , కోశాధికారిగా శంకర్ , ఉపాధ్యక్షులుగా అనిల్ కుమార్ , కార్యదర్శిగా కే శంకర్ , ప్రచార కార్యదర్శిగా అనిల్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే..చర్యలు తప్పవు : ఎస్ఐ

మక్తల్ : చట్టాన్ని అతిక్రమిస్తే..చర్యలు తప్పవని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మక్తల్ టౌన్‌లో బురాన్ గడ్డ ఏరియాలో నారాయణపేట రోడ్డులో తేది:14.07.2024 న వినాయక విగ్రహాల తయారీ కేంద్రం వద్ద కొంతమంది ఆకతాయిలు ఆడుకుంటూ అక్కడ విగ్రహాలను ధ్వంసం చేశారని, విగ్రహాల ధ్వంసంకు సంబంధించి రెండు ఫిర్యాదులు ఇవ్వగా వాటిపై రెండు కేసులు క్రైమ్ నెంబర్. 191/24, 197/24 U/S 191(3),329(4),324(4),229 rw190) భారతీయ న్యాయ సంహిత ప్రకారం రెండు కేసులలో ఆరుగురు వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు. మక్తల్ కేంద్రానికి సంబంధించి బాలురు మైనర్లు ఉండడంతో వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి జోనల్ స్టేట్ హోమ్ కు 14 రోజుల పాటు తరలించడం జరిగిందని తెలిపారు. నిందితులను చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని అన్నారు. ఎవరూ చట్టాన్ని అతిక్రమించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా శాంతియుతంగా ఉండాలని , సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం చేయరాదని, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదని తెలిపారు.

బస్సు, ద్విచక్ర వాహనం ఢీ.. వ్యక్తి మృతి



నవ తెలంగాణ - నారాయణపేట

ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఆశన్ పల్లి గ్రామానికి చెందిన ఎరుకలి రాములు (53) అక్కడికక్కడే మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని ఆశన్‌పల్లి గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎరుకలి రాములు గ్రామపంచాయతీ కార్మికునిగా విధులు నిర్వహించే వాడని, మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎరుకలి రాములు మృతి చెందడంతో ఆశన్ పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎరుకలి భార్య రోదనలు మిన్నంటాయి. ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ బాలిక మృతి

మల్దకల్ : మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామానికి చెందిన మైనర్ బాలిక పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం బాలికను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి ఈ నెల 22 వ తేదీన డాక్టర్లు మెరుగైన వైద్య కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ తెలిపారు. బాలిక తల్లి మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.